
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం
29 మే 2026
పేజీలు : 08



# పేదల పెన్నిధి ఎన్టీఆర్

## ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు





- శేరిలింగంపల్లిలో ఘనంగా నిర్వహణ
- తెలుగుదేశం పార్టీకి కొత్త ఊపిరి
- పేదల సంక్షేమమే ఎన్టీఆర్ ధ్యేయం
- చంద్రబాబు సాయంతో సైబరాబాద్ అభివృద్ధి

**శేరిలింగంపల్లి, మే 28 (జనంసాక్షి):** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అవిశ్రాంత కృషి చేసిన మహనీయుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ చేవెళ్ల పార్లమెంటరీ నియోజకవర్గ కన్వీనర్ కట్టా వెంకటేష్ గౌడ్ అన్నారు. నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంతోపాటు మాదాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్‌లో శివ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో కట్టా వెంకటేష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని జేపీ నగర్‌లో అమర్ చంద్ నేతృత్వంలో, హైదర్ నగర్‌లోని భాగ్యనగర్ సొసైటీలో పోలింగ్ సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో కూడా పాల్గొని నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కట్టా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం, అభ్యున్నతి తోపాటు బడుగు బలహీన వర్గాలకు తెలుగుదేశం పార్టీలో రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బంగారు భవిష్యత్తుకు బాటలు పరిచిన మహోన్నత నేత ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ సృష్టికర్త, రాజకీయ చైతన్య రథం నందమూరి తారక రామారావు రాష్ట్రంలోని ప్రతి నిరుపేదకు తినడానికి తిండి, ఉండడానికి గూడు, కట్టుకోవడానికి బట్ట అనే నినాదంతో పార్టీని స్థాపించి అనుకున్న లక్ష్యాలను దాదాపుగా పూర్తి చేశారన్నారు.

పటేల్, పట్వారీ వ్యవస్థను నిర్మూలించి మండల వ్యవస్థను స్థాపించడం విప్లవాత్మక అడుగని, 1982లోనే రెండు రూపాయలకు కిలో బియ్యం, ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి తెలుగువాడి ఖ్యాతిని దేశం నలుమూలలకు చాటిన మహానేత ఎన్టీఆర్ అని పునరుద్ఘాటించారు. చంద్రబాబు నాయుడు సైబరాబాద్ అనే ఐటీ నగరాన్ని స్థాపించి ఎంతోమందికి ఉపాధి కల్పించారని, సైబర్ టవర్స్ ద్వారా దేశ సాంకేతిక రంగంలో గొప్ప మలుపు తెచ్చారని శ్లాఘించారు.

రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసి పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎనలేని సేవలు అందించే దిశగా పార్టీ ప్రణాళికలను రూపొందిస్తుందని, రెండు మూడు నెలల్లో పార్టీ దశా దిశను నిర్ణయించడం జరుగుతుందని కట్టా వెంకటేష్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆరేపల్లి శివ గౌడ్, బీఎస్ఎన్ కిషోర్ యాదవ్, సోమ మధుమోహన్, శ్రవణ్ కుమార్, సాంబశివరావు, నారాయణరావు, రంగారావు, ఐఆర్కె రాజు, నాని కరి, రామారావు, గంట పరమేశ్వరరావు, శేషుబాబు, సత్యనారాయణరాజు, అనిల్, ప్రసాద్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లోపలి పేజీలో





## అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డ్‌తో పాటు ప్రపంచ రికార్డు గుర్తింపు

- లక్ష్మి ఫౌండేషన్ సేవలకు బి.రాజ్‌కుమార్‌కు ఘనత
- సామాజిక, సాంస్కృతిక సేవలకు అపూర్వ గౌరవం
- తండ్రి-కుమారులు ఒకేసారి అవార్డు సాధన
- 135 మంది కళాకారులతో విశేష కార్యక్రమం

లోపలి పేజీలో





## కోట్ పల్లిలో ఘనంగా బక్రీద్ పండుగ

**కోట్ పల్లి మే 28(జనంసాక్షి):** త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను కోట్ పల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరుపుకున్నారు. గురువారం ఉదయం నుంచే గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ముస్లిం సోదరులు కొత్త దుస్తులు ధరించి స్థానిక ఈద్గా వద్దకు చేరుకున్నారు. అక్కడ ప్రత్యేక సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. మత పెద్దలు ఖుర్బానీ ప్రాముఖ్యతను, త్యాగనిరతిని వివరిస్తూ ప్రసంగించారు. ప్రార్థనల అనంతరం ఒకరి ఒకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం సంప్రదాయం ప్రకారం ఖుర్బానీ కార్యక్రమం నిర్వహించి, మాంసాన్ని పేదలకు, బంధుమిత్రులకు పంచిపెట్టారు. గ్రామంలోని హిందూ, క్రైస్తవ సోదరులు కూడా ముస్లిం సోదరుల ఇళ్లకు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోట్ పల్లి పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్ఐ శైలజ ఆధ్వర్యంలో ఈద్గా వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. పండుగ ప్రశాంతంగా ముగియడంతో స్థానిక ప్రజలు, పోలీసు అధికారులు సంతోషం వ్యక్తం చేశారు.



## ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లే పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించండి

ప్రభుత్వ బడిలో నాణ్యమైన విద్య : మండల విద్యాధికారి మహిపాల్ రెడ్డి

లోపలి పేజీలో

## కోట్‌పల్లిలో 11వ రోజు వీఓఏల నిరవధిక సమ్మె

- బక్రీద్ వేళ సంఘీభావం, సురుకుమా పంపిణీ
- 24 గ్రామాల వీఓఏలు ఉద్యమం
- వేతనం, ఆరోగ్య భీమా, పని భారం తగ్గింపు డిమాండ్
- ప్రభుత్వం స్పందించకపోతే సమ్మె ఉధృతం
- డిమాండ్లు నెరవేరే వరకు వెనక్కి తగ్గేది లేదు

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**తెలుగు ప్రజలలో రాజకీయ చైతన్యాన్ని తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ : పోచబోయిన సురేష్ యాదవ్**





**హయత్ నగర్, మే 28 (జనం సాక్షి) :** వనస్థలిపురం పనామా కామన్ వద్ద తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక, మాజీ ముఖ్యమంత్రి మహానేత నందమూరి తారక రామారావు జయంతి వేడుక లలో మనసురాబాద్ కాంగ్రెస్ యువ నాయకులు పోచబోయిన సురేష్ యాదవ్ పాల్గొని, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోచబోయిన సురేష్ యాదవ్ మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత ఎన్టీఆర్, ప్రజా సేవకు ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు ఎప్పటికీ తెలుగు ప్రజలు మరువలేనివని అన్నారు. తెలుగు ప్రజలలో ఓటర్ స్థాయి నుండి రాజకీయ చైతన్యాన్ని తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని సగర్వంగా చెప్పుకుంటున్నాము. తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన మహానేత ఎన్టీఆర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూరెళ్ళ వేములయ్య గౌడ్, ఎన్టీఆర్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

**మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 103వ జయంతి వేడుకలు.**

**నిజాంపేట్ :** నవరస నటసర్వభౌముడు సమైక్య ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు పేదల పాలిట పెన్నిధి ,ఆంధ్రుల ఆత్మగౌరవం కోసం పోరాటం చేసిన డాక్టర్ నందమూరి తారక రామారావు 103 వ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ సర్కిల్ ప్రగతినగర్ లో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు నాగరాజు చౌదరీ, రవికిరణ్ వాకలపూడి హాజరు కాగా . వందలాది మంది అభిమానులు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు ముఖ్యంగా లీడర్ నరసింహ రెడ్డి , కాసాని వీరేష్,మేకల వెంకటేష్ , మాజీ కార్పొరేటర్లు తదితరులు విగ్రహానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు

**మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జన్మదిన వేడుకల్లో కులం హనుమంతు రెడ్డి.**

తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం చేసిన మహానేత నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలు కమ్మ సేవ సమితి వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు బహదూర్ పల్లి చౌరస్తా లో గల ఎన్టీఆ జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి తో కాంగ్రెస్ నాయకులు కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. .

**మొయినాబాద్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను బంజారాహిల్స్ లోని టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా టీడీపీ మొయినాబాద్ మండల అధ్యక్షుడు ఎల్గని యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం టీడీపీ పార్టీ మొయినాబాద్ మండల అధ్యక్షుడు ఎల్గని యాదయ్య గౌడ్ మాట్లాడుతూ.. తెలుగు వారి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన గొప్ప మహానుభావుడని అన్నారు. ఆడబిడ్డలకు ఆస్తి హక్కు పేదలకు ఇళ్లు నిర్మాణం పేదలకు రూ.2 లకే బియ్యం అందించి. పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. క్రమశిక్షణకు మారుపేరు అనీ ఆయన చూపిన మార్గంలోనే తాము నడుచుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ మొయినాబాద్ మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# యాలాలలో బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు

**యాలాల, మే 28 (జనంసాక్షి) :** బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని యాలాల మండల కేంద్రంలో గురువారం ముస్లిం సోదర సోదరీమణులకు కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ పండుగ త్యాగం, భక్తి, విశ్వాసానికి ప్రతీక అని మండల కాంగ్రెస్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. మహమ్మద్ ప్రవక్త బోధించిన సమైక్యతను, సహోదర భావాన్ని అందరూ అనుసరించాల ని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శివయ్య, యాలాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైపాల్, 2వ వార్డు సభ్యులు జిలాని, 6వ వార్డు సభ్యులు శేఖర్, ఉపాధ్యక్షులు మోహిజ్, కార్యదర్శి హైమద్ పాల్గొన్నారు. అలాగే



అచ్యుతాపూర్ మాజీ సర్పంచ్ మధుసుధన్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, యు. వెంకటయ్య, వార్ల సులేమాన్, మైను, మల్ సాబ్, జమీర్, బషీర్, ముస్తఫా, గఫూర్, నసిర్. రజాక్, అనిఫ్, పైయాజ్, మబ్బుల్, మక్సుద్, టైర్ పంక్చర్ రజాక్ తదితరులు హాజరయ్యారు.

# ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లే పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించండి

**ప్రభుత్వ బడిలో నాణ్యమైన విద్య : మండల విద్యాధికారి మహిపాల్ రెడ్డి**

**యాలాల మే 28 (జనంసాక్షి) :** ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లే పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని యంఈఓ మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు.

పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నికోలస్, జిల్లా కలెక్టర్ మరియు డిఈఓ వికారాబాద్ ఉత్తర్వుల మేరకు మండలంలోని ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో ప్రభుత్వం సరఫరా చేసిన టిఎల్ యం కిట్లను గురువారం మండల విద్యాధికారి మహిపాల్ రెడ్డి క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.

గత విద్యా సంవత్సరం ప్రారంభమైన యుపిఎస్ చెన్నారం, యంపిపిఎస్ సంగెంకుర్దు పాఠశాలలను సందర్శించి, టెండర్ ద్వారా సరఫరా చేసిన సామగ్రిని పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులు, గ్రామ సర్పంచ్‌లు, ప్రీ ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లు, ఆయాల సమక్షంలో దాదాపు 45 ప్రధాన ఐటమ్స్, 100 సబ్ ఐటమ్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించి ధ్రువీకరించారు. చెన్నారం పాఠశాల ఇన్‌చార్జి శివకుమార్, ప్రీ ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ శిరీష, ఆయా రూప సమక్షంలో తనిఖీ జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నవీన పవన్ రెడ్డి తన కుమారునితో పాటు గ్రామానికి చెందిన మరో 15 మంది పిల్లలను ప్రీ ప్రైమరీ పాఠశాలలో చేర్పిస్తానని హామీ ఇచ్చారు. దీనిపై యంఈఓ మహిపాల్ రెడ్డి వారిని ప్రత్యేకంగా అభినందించారు. సంగెంకుర్దు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పరమేష్, సర్పంచ్ సుధా లక్ష్మీకాంత్ రావు, ఇన్‌స్ట్రక్టర్ కే. లత, ఆయా మహేంద్రమ్మ, ఉపాధ్యాయురాలు జయశ్రీ సమక్షంలో ప్రతి ఐటమ్‌ను పరిశీలించి సరిగ్గా ఉన్నట్లు ధ్రువీకరించారు. యంఈఓ మాట్లాడుతూ జూన్ 12 నుంచి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ ప్రీ ప్రైమరీ పాఠశాలల్లోని సౌకర్యాలను వివరించి చేర్పించేలా చొరవ తీసుకోవాలని యంఈఓ మహిపాల్ రెడ్డి ఇరు గ్రామాల సర్పంచులను కోరారు. కొత్తగా 5 ప్రీ ప్రైమరీ పాఠశాలలు 2026-27 విద్యా సంవత్సరానికి గాను మండలంలో జడ్పీ హెచ్ ఎస్ కోకట్, యంపిపిఎస్ యాలాల బాయ్స్, యంపిపిఎస్ జుంటిపల్లి, యంపిపిఎస్ అగ్గనూర్, యంపిపిఎస్ పగిడియాల్ లకు నూతనంగా 5 ప్రీ ప్రైమరీ పాఠశాలలు మంజూరైనట్లు యంఈఓ తెలిపారు. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంటనే ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్ : కేతిరెడ్డివల్లి సర్పంచ్ గోడుగు యాదయ్య

**మొయినాబాద్ :** త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని కేతిరెడ్డివల్లి సర్పంచ్ గోడుగు యాదయ్య, ఉపసర్పంచ్ గోటూరి అనితరెడ్డి, మండల గౌడ సంఘం అధ్యక్షులు అంజయ్యగౌడ్లు అన్నారు. గురువారం బక్రీద్ పండుగను పురస్కరించుకోని మండలంలోని ఆయా గ్రామాలలో ముస్లీం సోదరులు ఈద్గాల వద్ద ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు ముస్లీం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. కేతిరెడ్డిపల్లిలో ముస్లీం సోదరులకు సర్పంచ్ గోడుగు యాదయ్య, ఉపసర్పంచ్ గోటూరి అనితరెడ్డి, నాయకులు కలిసి బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్లు వంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గోటూరి వంశీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ధారూర్ :** మండల పరిధిలోని వివిధ గ్రామాలతో పాటుగా మండల కేంద్రమైన ధారూర్ లో గురువారం ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఉదయమే నూతన వస్త్రాలు ధరించి ఈద్గా.దర్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఆ తర్వాత ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అదేవిధంగా ముస్లిం సోదరులు. ఈద్గా వద్ద మత గురువుల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మొల్ సాబ్ ఖాలిల్ వికారాబాద్ నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి లాల్ హమ్మద్.ధారూర్ కా భాద్షా దావూద్.నాయుమ్.అబ్దుల్ ఖాదర్.సలావ్ ద్దీన్.బషీర్. సులేమాన్.ఖాజా.అఖిల్. ఖదీర్ పాల్గొన్నారు.

**తాండూరు :** బక్రీద్ పండుగ భక్తి, త్యాగం, కరుణ, విశ్వాసం అనే గొప్ప గుణాలను ప్రజల్లో పెంపొందిస్తుందని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం తాండూరులోని ఖాంజపూర్, ముషద్ దర్గా, చెన్గేస్ పూర్ సమీపంలోని ఈద్గాలలో జరిగిన బక్రీద్ ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలను, ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని 'ఈద్ ముబారక్' అంటూ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు ధారసింగ్, ఏఎంసీ చైర్మన్ పట్లోళ్ల నర్సింలు, పలువురు కౌన్సిలర్లు, మత పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

# కోట్‌పల్లిలో 11వ రోజు వీఓఏల నిరవధిక సమ్మె

**కోట్‌పల్లి, మే 28 (జనంసాక్షి):** కోట్‌పల్లి మండల కేంద్రంలో వీఓఏ, ఐకేపీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారంతో 11వ రోజుకు చేరుకుంది. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించు కొని సమ్మె శిబిరం వద్ద సందడి నెలకొంది. మండలంలోని 24 గ్రామాలకు చెందిన వీఓఏలు, సంఘం సభ్యులు గత 11 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా సమ్మె చేస్తున్నారు. బక్రీద్ సందర్భంగా వీఓఏ గ్రామ సంఘంలో పనిచేస్తున్న సయ్యద్ హుసేన్ సమ్మె శిబిరానికి వచ్చి సమ్మెలో ఉన్న కార్మికులందరికీ బక్రీద్ స్పెషల్ సురుకుమా స్వయంగా అందజేశారు. అనంతరం కార్మికులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపి, వారి డిమాండ్లకు పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సమ్మెలో పాల్గొన్న కార్మికులు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఉద్యమ గీతాలు ఆలపించారు. డిమాండ్లు నెరవేరే వరకు వెనక్కి తగ్గేది లేదని నినాదాలు చేశారు.

**కార్మికుల ప్రధాన డిమాండ్లు ఇవే:**

వేతనం కనీస వేతనం నెలకు రూ.26,000 చెల్లించాలి., ప్రతి కార్మికుడికి ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలి., మహిళా కార్మికులపై పని భారాన్ని తగ్గించాలి., మండల కేంద్రంలో ట్రైబ్ హోం ఏర్పాటు చేయాలి. ఐకేపీ, వీఓఏ, జేఏసీ అధ్యక్షులు జి. దేవయ్య మాట్లాడుతూ, 11 రోజులుగా శాంతియుతంగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నుంచి స్పందన లేదని, మా డిమాండ్లు సహేతుకమైనవని, వెంటనే పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మండలంలోని 24 గ్రామాల వీఓఏలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. డిమాండ్లు పరిష్కరించే వరకు నిరవధిక సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డ్‌తో పాటు ప్రపంచ రికార్డు గుర్తింపు

- **లక్ష్మి ఫౌండేషన్ సేవలకు బి.రాజ్‌కుమార్‌కు ఘనత**
- **సామాజిక, సాంస్కృతిక సేవలకు అపూర్వ గౌరవం**
- **తండ్రి-కుమారులు ఒకేసారి అవార్డు సాధన**
- **అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రేరణ**
- **135 మంది కళాకారులతో విశేష కార్యక్రమం**

**ఇబ్రహీంపట్నం, మే 27 (జనంసాక్షి):** సామాజిక సేవా, సాంస్కృతిక కార్యక్రమాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు బి.రాజ్‌కుమార్ అరుదైన గౌరవాన్ని అందుకున్నా రు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకల సందర్భంగా ఆయనకు "అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డు-2026" ప్రదానం చేశారు. కళానిలయం సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ అబిడ్స్‌లోని తెలంగాణ సరస్వతి పరిషత్‌లో నిర్వహించిన ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమంలో ఒకే వేదికపై 135 మంది కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించిన సందర్భంగా ఏర్పాటు చేసిన విశేష కార్యక్రమానికి రాజ్‌కుమార్ అందించిన సేవలను గుర్తిస్తూ గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ ఫోరం సర్టిఫికేట్‌ను అందజేసింది. రాష్ట్ర మాజీ స్పీకర్ మధుసూదనాచారి చేతుల మీదుగా ఆయన అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమం ప్రపంచ రికార్డు స్థాయిలో గుర్తింపు పొందినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా బి.రాజ్‌కుమార్ మాట్లాడుతూ, తనకు లభించిన ఈ గౌరవాలు సమాజ సేవకు మరింత ప్రేరణనిస్తాయని అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేస్తూ సామాజిక అభివృద్ధికి తన వంతు కృషి కొనసాగిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమం లో పలువురు ప్రజాప్రతినిధులు, సామాజికవేత్తలు, సాంస్కృతిక రంగ ప్రముఖులు పాల్గొని బి.రాజ్‌కుమార్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఆయనకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేసి ఘనంగా సత్కరించారు. కాగా, రాజ్‌కుమార్ కుమారుడు, ఎన్ఎస్ యూఐ నాయకుడు బి.వినయ్ కుమార్ కూడా అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా "అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డు--2026" అందుకోవడం విశేషం. తండ్రి, కుమారుడు ఒకే కార్యక్రమంలో ప్రతిష్టాత్మక అవార్డులు అందుకోవడంతో కుటుంబ సభ్యులు, మిత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి అవార్డులు, ప్రశంస పత్రాలు మరిన్ని అందుకోవాలని పలువురు ఆకాంక్షించారు.

# వ్యక్తి ప్రాణం ఖరీదు లక్షా ముప్పై వేలు?

## నల్లగొండలో దారుణం శ్రీ అక్షర సూపర్ స్పెషాలిటీలో బయటపడ్డ మోసం?




**నల్లగొండ ప్రతినిధి,మే 28,(జనం సాక్షి):** నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రకాశం బజారులోని శ్రీ అక్షర సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో డాక్టర్ నిర్వాకం వల్ల నిండు ప్రాణం పోయిందన్న ఆరోపణలు వస్తున్నాయి అసలేం జరిగింది. ఎమిరెడ్డి శంకర్ రెడ్డి యడవల్లి గ్రామం నారకట్పల్లి మండలంకి చెందిన వ్యక్తి గడిచిన 20 రోజుల క్రితం అనారోగ్యంతో శ్రీ అక్షర సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి వచ్చి డాక్టర్ రాంబాబు వద్ద చూపించుకోవడంతో గాల్ బ్లాడర్ లో స్టోన్స్ ఉన్నాయని ఆపరేషన్ చేయాలని తెలిపినట్లు సమాచారం. అయితే ఆ వ్యక్తికి షుగర్ వ్యాధి ఉండటంతో నేను చేయనని డాక్టర్ నిరాకరించగా రెండు రోజుల వ్యవధిలో ఆర్ఎంపీ రెఫరల్‌తో తాను మళ్ళీ అదే ఆసుపత్రిలో డాక్టర్ రాంబాబు వద్దకు తీసుకొచ్చి చేర్చినట్లు బంధువులు తెలిపారు. మొత్తానికి సర్జరీ చేసిన డాక్టర్ రెండు రోజులు తరువాత డిచార్జి చేయగా 8 రోజుల తరువాత అతడి ఆరోగ్యం పూర్తిగా క్షీణించిన తరుణంలో శ్రీ అక్షర ఆసుపత్రికి తీసికొని రాగా పేషేంట్ కండిషన్ సీరియస్‌గా ఉందని అతడికి ట్రీట్మెంట్ చేయడానికి నా వద్ద పూర్తి సౌకర్యాలు లేవని పక్కనే ఉన్న స్కందా ప్రయివేటు ఆసుపత్రికి రెఫర్ చేశారు.

**అసలు ముచ్చట అక్కడే ప్రారంభం**

స్కందా ఆసుపత్రిలో ట్రీట్మెంట్ తీసుకుంటూ ఉండగా పెద్ద ఎత్తున సుమారు 4 లక్షల బిల్లు అవగానే కుటుంబ సభ్యులు మేము లక్షల రూపాయలు కట్టలేము అని కామినేని నార్కట్‌పల్లికి వెళ్లడంతో అక్కడి డాక్టర్లు పేషేంట్ కోలుకోవడం చాలా కష్టంగా ఉంది అని ట్రీట్మెంట్‌కి బాడీ సహకరించడం లేదు అని తెలపడం వారి వంతు వారి ప్రయత్నం వారు చేసిన ఈ నెల28 న మధ్యాహ్నం ప్రాణాలు పోయాయి. ఇది ముమ్మాటికి డాక్టర్ చేసిన నిర్లక్ష్య సర్జరీ కారణం అని ఆరోపణలు వస్తున్నాయి. మొత్తానికి ప్రాణము ఖరీదు ఒక లక్ష ముప్పై వేలు వారి కుటుంబానికి ఇచ్చినట్లు ఆరోపణలు బహిరంగంగా నే వస్తున్నాయి.

**పేరుకు సూపర్ స్పెషలిటీ...కానీ అక్కడ ఉండే డాక్టర్లు ఇద్దరు**

ఈ ఆసుపత్రికి ఉండవలసిన కనీస ప్రమాణాలు కుడా కలిగి లేవు చుట్టూరా ఫైర్ ఇంజన్ అలాగే అంబులెన్స్ తిరగాలి కానీ అవేమి లేదు కానీ సూపర్ స్పెషాలిటీ పేరుకే అనే విధంగా ఉంది.ఇది మరో విషయం ఏమిటి అంటే ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ గా విధులు నిర్వహిస్తు ప్రయివేటు ఆసుపత్రి నడిపిస్తున్న వైనం గతంలో ఈయన చేసిన ఒక సర్జరీ కుడి వైపు చేయాల్సింది ఎడమ వైపుకు చేసినట్లు ఆరోపణలు మరికొన్ని ఇలాగే బయటకు రాకుండా డబ్బులు ఇచ్చి మసిపూసి మారేడు కాయ చేస్తున్నాడు అని ఆరోపణలు ఉన్నాయి.ఇప్పటికి అతని మీద మెడికల్ బోర్డు నల్లగొండ లో పలు ఫిర్యాదులు ఉన్నట్లు ఆరోపణలు.మరి ఆసుపత్రి నిర్వహణ ప్రమాణాల మీద జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకుంటారా లేదా వేచి చూడాలి.



**మాత్రలు వేసుకోలేదు అందుకే చనిపోయాడు : డాక్టర్ రాంబాబు**

20 రోజుల క్రితం వచ్చాడు గాల్ బ్లాడర్ స్టోన్ ఆపరేషన్ చేసినం మూడు రోజులుగా అతనికి షుగర్ టాబ్లెట్ లు వేసుకొక పోవడం వల్ల ఎండలు బాగా ఉండటం తో డి హైడ్రేషన్ కావడం తో మొత్తం ఇబ్బంది అయింది అని షుగర్ ఎక్కువ అయ్యి అన్నం కూడా తినకుండా ఉండటం తో ప్రాణము మీదకు వచ్చింది ని తెలిపారు.మరి మీరు తప్పుచేయని దానికి డబ్బులు ఎలా ఇచ్చారు అని అడుగగా దాటవేసే ప్రయత్నం చేస్తూ స్కందా ఆసుపత్రిలో 4 లక్షల బిల్లు కట్టిన వాళ్ళు వాళ్ళని అడగాలి కానీ నన్ను అడగారు అని నేను నల్లగొండ ఎనలేని సేవలు చేస్తున్న చాలా సర్జరీలు చేస్తున్న అని నెలకు సుమారు 150 సర్జరీలు చేస్తున్న అని అలాగే నా గురించి తెలుసుకోండి అని తెలిపారు.

# ఘనంగా బక్రీద్ వేడుకలు



**శామీర్ పేట్, మే 28(జనం సాక్షి ) :** శామీర్ పేట్ ఈద్గాలో ముస్లిం సోదరులు బక్రీద్ సందర్భంగా గురువారం ప్రార్థనలు నిర్వహించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసు సిబ్బంది కూడా ముస్లిం సోదరులకు బక్రీద్ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ ఉద్యమ కారులు, కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు.. త్యాగానికి గుర్తుగా బక్రీద్ పండుగ జరుపుకుంటారని తెలిపారు. బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఫ్జల్ ఖాన్ తో పాటు ముస్లిం మైనారిటీ నాయకులు సమీయోద్దీన్, షఫీయోద్దీన్,చాంద్ పాషా, మహ్మద్ ఇర్ఫాన్, ఫారూఖ్,నాసర్ అలీ, నిసార్ అహ్మద్ ఖాన్, ఇస్మాయిల్ ఖాన్,షోయబ్ , మహబ్బూబ్ జానీ,తయ్యబ్,అన్వర్, అక్బర్ అక్రమ్, మహ్మద్ ఇమ్తియాజ్ అహ్మద్, ఆజం అజ్మత్,అరాఫత్, అజీం, ఉబేద్,నసీర్ ఖాన్, పాల్గొన్నారు.

# నగరంలోని తొలి క్లా ఎంటర్టైన్‌మెంట్

**ఖైరతాబాద్, మే 28 (జనం సాక్షి)** : భారత దేశపు తొలి ప్రత్యేక క్లా ఎంటర్టైన్మెంట్ బ్రాండ్ క్లా కల్చర్ తన ఫ్లాగ్‌షిప్ డెస్టినేషన్‌ను నగరంలోని శరత్ సిటీ కాపిటల్ మాల్లో ప్రారంభించినట్లు క్లా కల్చర్ సీఈఓ సిల్వియో లీడిట్కే గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆయన మాట్లా డుతూ ఈ వినోద కేంద్రంలో 70కి పైగా ప్రీమియం క్లా మెషీన్లు, ప్రత్యేక ప్రైజ్ వాల్, డిజిటల్ గేమ్ కార్డ్ సిస్టమ్, కలెక్టర్ల కోసం అరుదైన ట్రోఫీలు అందుబా టులో ఉన్నాయని తెలిపారు. జెన్ జెడ్, మిలీనియ ల్స్, కుటుంబాలు, పాప్ కల్చర్ అభిమానులను లక్ష్యంగా చేసుకుని రూపొందించిన ఈ సోషల్-ఫస్ట్ ఎంటర్టైన్మెంట్ స్పేస్ వినోదానికి కొత్త అనుభవాన్ని అందిస్తోందని తెలిపారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్


## నిర్దవెల్లిలో ఘనంగా బక్రీద్ పర్వదినం



**కేశంపేట, మే 28 (జనంసాక్షి) :** మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామంలో గురువారం ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకొన్నారు. గ్రామ సమీపంలో ఉన్న ఈద్గా వద్ద సామూహిక ప్రార్థనలు చేశారు. బక్రీద్ పర్వదినం యొక్క విశిష్టతను మత పెద్దలు వివరించారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు అలింగణం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్ ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షులు ఎండి. మక్బుల్ ,జబ్బార్ ఖాన్, హఫీజ్ ఖాన్,ఖాలిక్ మౌలిసబ్, నసీరుద్దీన్,అర్మాన్ మౌలిసాబ్ ,జాహెద్ , ఇస్మాయిల్,జబ్బర్,అజిస్ ఖాన్, అమేర్ , మోహిజ్,ఖాజా, పాషా,సిరాజ్, వాజీద్,బద్రుద్దీన్,అజహర్ ,జాకీర్,శాబొద్దీన్,మజహర్, సింగల్ విండో డైరక్టర్ పల్లాటి కృష్ణయ్య, నాయకులు జంగయ్య , ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్

## బీఆర్ఎస్ మైనార్టీ మండల అధ్యక్షులు ఇమ్రాన్



**షాబాద్, మే 28(జనం సాక్షి);** త్యాగానికి, సహనానికి, మానవత్వానికి ప్రతీక బక్రీద్ అని బిఆర్ఎస్ మైనార్టీ మండల అధ్యక్షులు ఇమ్రాన్ అన్నారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం ఈద్గా ల వద్ద అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... బక్రీద్ సందర్భంగా పేదలకు సహాయం చేయడం, అవసరమైన వారికి తోడ్పాటు అందించడం ఇస్లాం మత గొప్పతనమని అన్నారు. పరస్పర ప్రేమాభిమానాలు, సోదర భావం పెంపొందుతాయని పేర్కొన్నారు. సమాజంలో శాంతి సామరస్య వాతావరణం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ముక్రమ్ ఖాన్, డా" ఇమ్రాన్, అజీమ్, కలీం, రఫీ, రుక్మదిన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల నకిలీ జీఓల కేసు

## నిందితుల ఇళ్లలో పోలీసుల సోదాలు

**రాజేంద్రనగర్, మే27(జనంసాక్షి) :** నార్సింగి గ్రామంలో కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములకు సంబంధించి నకిలీ జీఓలు సృష్టించిన కేసులో కామూరి నాగేశ్వరరావు, నిమ్మల రామస్వామి గౌడ్, నిమ్మల రాజేష్ గౌడ్, నిమ్మల వేణుగోపాల్ గౌడ్, గరేళ మంగపై ఈ నెల 23న నార్సింగి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు ఐన విషయం తెలిసిందే, తహసీల్దార్ ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు గురువారం గండిపేటలోని నిందితుల ఇళ్లలో సోదాలు నిర్వహించారు. ఇప్పటికే స్థలంలోని అక్రమ నిర్మాణాలను అధికారులు కూల్చివేశారు. సోదాల్లో ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన కీలక పత్రాలు లభించినట్లు సమాచారం.

# ప్రోటీన్ వినియోగంపై ఆశీర్వాద్ దేశవ్యాప్త ప్రచారం

**ఖైరతాబాద్, మే 28 (జనం సాక్షి) :** అధిక ప్రోటీన్ ఉన్న ఆశీర్వాద్ ఆటా దేశ వ్యాప్తంగా 'ఏం తినేసి వచ్చాడో?' పేరుతో కొత్త ప్రచారాన్ని ప్రారంభించిన ట్లు ఆ సంస్థ ప్రతినిధులు గురువారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ రోజువారీ ఆహారంలో ప్రోటీన్ ప్రాధాన్యాన్ని తెలియజేయడ మే ఈ ప్రచార లక్ష్యం అన్నారు.గోధుమలు, సోయా ,శనగపప్పు, ఓట్స్ మిశ్రమంతో తయారైన ఈ ఆటా 100 గ్రాములకు సుమారు 15 గ్రాముల ప్రోటీన్ అందిస్తుందని తెలిపారు. ఐపీఎల్ నేపథ్యంలోని ప్రకటనల ద్వారా రోటీ ద్వారా కూడా శక్తి, బలం పొందవచ్చని సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నట్లు చెప్పారు. 1 కేజీ, 5 కేజీల ప్యాకుల్లో ఈ ఉత్పత్తి హైదరాబాద్ సహా ప్రధాన నగరాల్లో ఈ-కామర్స్ ప్లాట్‌ఫార్మ్‌లలో అందుబాటులో ఉందని తెలిపారు. ఆశీర్వాద్ ఆటా విత్ హై ప్రోటీన్ ఢిల్లీ, ముంబై, బెం గళూరు, హైదరాబాదు, చెన్నై, కోల్?కత్తా నగరాలలో ఈ-కామర్స్ ప్లాట్ఫార్మ్ పై 1 కేజి, 5 కేజీల ఎస్?కే యూలలో అందుబాటులో ఉందని చెప్పారు.



## జవహర్‌నగర్‌లో ఘనంగా బక్రీద్ ప్రార్థనలు

### సమస్త మానవాళికి శాంతి చేకూరాలని ప్రార్థనలు



**జవహర్ నగర్, మే 28 (జనంసాక్షి):** జవహర్ నగర్ పరిధిలోని వివిధ ఈద్గా మైదానాలు, మసీదుల్లో బక్రీద్ పండుగ ప్రార్థనలు గురువారం ప్రశాంత వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక నమాజ్‌లు నిర్వహించి దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ప్రార్థించారు. వెంకటేశ్వర కాలనీలో షేక్ అహ్మద్ ఆధ్వర్యంలో, వికలాంగుల కాలనీలో సయ్యద్ ముబషీర్, ఎండి మొయినుద్దీన్, సయ్యద్ సైద్ ఆధ్వర్యంలో, అంబేద్కర్ నగర్‌లో షేక్ అహ్మద్ భాష, ఎండి నూరుద్దీన్ నాయకత్వంలో ప్రార్థనలు జరిగాయి. అలాగే మల్కారం ప్రాంతంలో ఎండి షాబుద్దీన్, ఫరానగర్‌లో కరం ఖాన్, అరుంధతి నగర్‌లో షేక్ సుల్తాన్, వైఎస్సార్ నగర్‌లో ఎండి జావీద్, ఎండి హుస్సేన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు ఎండి పాషామియా, కార్యదర్శి కాలేష్, ఎండి వహీద్, మహమ్మద్ షఫీ, షేక్ హబీబ్, అహీమ్ ఖాన్ సాబ్, టీ మస్తాన్, మహమ్మద్ సోహెల్, మహమ్మద్ మోహిత్, మహమ్మద్ అజీమ్, ఎండి బషీర్ తదితరులు పాల్గొన్నారు. త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగ సందర్భంగా సమస్త మానవాళికి శాంతి, సుఖసంతోషాలు కలగాలని, అల్లా అన్ని వర్గాల ప్రజలపై కరుణ చూపాలని ప్రార్థించినట్లు నాయకులు తెలిపారు. బక్రీద్ ప్రార్థనలు ప్రశాంతంగా ముగిసేందుకు పూర్తి స్థాయిలో సహకరించిన పోలీస్ శాఖ అధికారులకు ముస్లిం సంఘ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జూదంతో జీవితాలను నాశనం చేసుకోవద్దు



**మర్పల్లి మే 27 (జనంసాక్షి)** పేకాట ఆడి జీవితాలను నాశనం చేసుకోవద్దని, సరదాగా మొదలైన ఆట వ్యసనంగా మారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని దెబ్బతీసి ఆర్థికంగా బలహీనం చేస్తుందని మర్పల్లి ఎస్ఐ అబ్దుల్ రావుఫ్ పేర్కొన్నారు. బుధవారం గ్రామ శివారులో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు పోలీసులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. పేకాట ఆడుతున్న ఐదు మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ. 8,920/- నగదు, నాలుగు సెల్‌ఫోన్లు, నాలుగు బైకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడడం చట్టరీత్యా నేరమని ఎవరైనా పేకాట ఆడుతున్నట్టు సమాచారం ఉంటే తమకు అందివ్వాలని సమాచారం ఇచ్చిన వ్యక్తుల గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్సై అబ్దుల్ రవూఫ్ తెలిపారు.

## మాజీ కో ఆప్షన్ మెంబర్ సలీం కుటుంబానికి బక్రీద్ శుభాకాంక్షలు



**నిజాంపేట్ మే 27( జనం సాక్షి) :** బక్రీద్ పండుగ సందర్భంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట సర్కిల్ మాజీ కోఆప్షన్ మెంబర్ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు సయ్యద్ సలీం భాయ్ ని వారి కుమారుడు శాన్ నవాబ్ ను బి ఆర్ ఎస్ పార్టీ నిజాంపేట సర్కిల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాంబశివారెడ్డి కలిసి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాలాజీ నాయక్ దూష కంటి వెంకటేష్ సంఘం నర్సింగ్ యాదవ్ కృష్ణ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆరోగ్య, భద్రతకై అర్హులైన ప్రతిఒక్కరూ సీఎంఆర్ఎఫ్‌ను వినియోగం చేసుకోవాలి



**నిజాంపేట్ మే 27 (జనం సాక్షి) :** అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారుడికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయించిన ఎల్ఓసీ పత్రాలను గురువారం చింతల్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన లబ్ధిదారులకు అందజేశారు. ఎల్వోసీ పత్రాల అందజేతలో భాగంగా సిఎంసీ 129 – సూరారం డివిజన్ నెహ్రూ నగర్ కి చెందిన కొండవీటి అన్నమ్మ భర్త కె. మంతెనయ్య రూ.75,000/- (డెబ్బై ఐదు వేల రూపాయలు) మంజూరు కాగా, 130 – సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీకి చెందిన నూకారపు సూర్యనారాయణ తండ్రి ఎన్. రామి నాయుడు కు రూ.1,50,000/- (ఒక లక్ష యాభై వేల రూపాయలు) మంజూరు కాగా ఆయా డివిజన్లకు చెందిన నాయకులు లబ్దిదారుల కుటుంబసభ్యులకు ఎల్వోసీ పత్రాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మంత్రి సత్య నారాయణ, సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్దిక్, నాయకులు బలరాం రెడ్డి, గుబ్బల లక్ష్మీనారాయణ, ప్రభుదాస్, దుర్గారావు, వెంకట్ రెడ్డి, విజయ్ కుమార్, లక్ష్మణ్, రాజు, సత్యనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చిలుకేశ్వర ఆంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణానికి రూ.21 లక్షల విరాళం

### ప్రకటించిన జల్లి మోహన్-మంజుల దంపతులు



**ఉప్పల్ మే 28 (జనంసాక్షి) :** ఉప్పల్ నియోజకవర్గంలోని చిలకనగర్‌లో ఉన్న ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీ చిలుకేశ్వర ఆంజనేయ స్వామి దేవాలయం (హరి హర క్షేత్రం) పునర్నిర్మాణ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. ఆలయ అభివృద్ధి మరియు పునర్నిర్మాణ పనులను వేగవంతం చేయాలనే సంకల్పంతో చిలకనగర్ వాస్తవ్యులు, గ్రామ పెద్దలు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జల్లి మోహన్--మంజుల దంపతులు భారీగా రూ.21 లక్షల (₹21,00,000) విరాళాన్ని ప్రకటించారు. ఈ శుభ సందర్భంలో ఉప్పల్ శాసనసభ్యులు శ్రీ బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జల్లి మోహన్--మంజుల దంపతులకు వేద ఆశీర్వచనాలతో పాటు శాలువాతో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి వారు అందిస్తున్న సహకారాన్ని కొనియాడుతూ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, చిలకనగర్ ప్రాంత అభివృద్ధికి జల్లి మోహన్ గారు ఎన్నో సంవత్సరాలుగా చేస్తున్న సేవలను గుర్తు చేసుకున్నారు. సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండే ఆయనకు, వారి కుటుంబ సభ్యులకు పరమేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. జల్లి మోహన్ మాట్లాడుతూ, "దేవాలయ నిర్మాణం ప్రతి భక్తుడి బాధ్యత. నా వంతుగా ఆలయ పునర్నిర్మాణంలో అన్ని విధాలా ముందుండి సహకరిస్తాను" అని హామీ ఇచ్చారు. ఆయన చేసిన ఈ భారీ విరాళం ఆలయ నిర్మాణ పనులకు మరింత ఊతమిస్తుందని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాంత్ ముదిరాజ్‌తో పాటు కమిటీ సభ్యులు దేవసాని బాలచందర్, గోనే అంజయ్య, పతంగి అమృత రావు, పొల్సంచ విటల్, కొంపల్లి రవీందర్ ముదిరాజ్, గుడి మధుసూదన్ రెడ్డి, సంఘీ స్వామి యాదవ్, బలరాం, గూడా శ్రీశైలం, బోడా విద్యాసాగర్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రామంతాపూర్ మెయిన్ రోడ్డుపై భారీ గుంతలు

### ప్రజలకు ప్రాణ సంకటంగా మారిన దుస్థితి



**ఉప్పల్ మే 28 ( జనం సాక్షి ):** రామంతాపూర్ మెయిన్ రోడ్డుపై ఏర్పడిన భారీ గుంతలు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణించే ఈ ప్రధాన రహదారి ప్రస్తుతం పూర్తిగా దెబ్బతిని వాహనదారులకు నరకయాతనగా మారింది. రోడ్డు మధ్యలో ఏర్పడిన పెద్ద పెద్ద గుంతలు ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లు, కార్ల యజమానులు, పాదచారులకు తీవ్ర ప్రమాదంగా మారాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉండే ఈ రహదారిపై గుంతలను తప్పించుకునే ప్రయత్నంలో వాహనదారులు ఒకరినొకరు ఢీకొట్టుకునే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు గుంతల్లో పడిపడి గాయపడుతున్న ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు పడినప్పుడు గుంతల్లో నీరు నిల్వ ఉండటంతో వాటి లోతు కనిపించక ప్రమాదాలు మరింత పెరుగుతున్నాయి. రాత్రి సమయంలో పరిస్థితి మరింత భయానకంగా మారుతోంది. సరైన వీధి దీపాల వెలుతురు లేకపోవడంతో గుంతలు కనిపించక వాహనదారులు ఒక్కసారిగా అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. స్కూల్ విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు ప్రతిరోజూ ఈ రహదారిపై ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. స్థానికుల ప్రకారం పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి శాశ్వత చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. తాత్కాలికంగా మట్టి వేసి వదిలేయడం తప్ప రోడ్డు పూర్తిస్థాయిలో మరమ్మతు చేయడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. కోట్ల రూపాయల పన్నులు వసూలు చేస్తున్న ప్రభుత్వం కనీసం ప్రజలకు సురక్షితమైన రహదారులు కూడా అందించలేకపోతుందా అని ప్రశ్నిస్తున్నారు. ప్రజల ప్రాణాలు పోయిన తర్వాత స్పందించడం కాకుండా, ప్రమాదాలు జరగకముందే అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. రామంతాపూర్ మెయిన్ రోడ్డును వెంటనే పునరుద్ధరించి, గుంతలను పూర్తిగా పూడ్చి నాణ్యమైన రహదారి నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.

# ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లే పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించండి

## ప్రభుత్వ బడిలో నాణ్యమైన విద్య : మండల విద్యాధికారి మహిపాల్ రెడ్డి




**యాలాల మే 28 ( జనంసాక్షి ) :** ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లే పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని యంఈఓ మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నికోలస్, జిల్లా కలెక్టర్ మరియు డిఈఓ వికారాబాద్ ఉత్తర్వుల మేరకు మండలంలోని ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో ప్రభుత్వం సరఫరా చేసిన టిఎల్ యం కిట్లను గురువారం మండల విద్యాధికారి మహిపాల్ రెడ్డి క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. గత విద్యా సంవత్సరం ప్రారంభమైన యుపిఎస్ చెన్నారం, యంపిపిఎస్ సంగెంకుర్దు పాఠశాలలను సందర్శించి, టెండర్ ద్వారా సరఫరా చేసిన సామగ్రిని పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులు, గ్రామ సర్పంచ్‌లు, ప్రీ ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లు, ఆయాల సమక్షంలో దాదాపు 45 ప్రధాన ఐటమ్స్, 100 సబ్ ఐటమ్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించి ధ్రువీకరించారు. చెన్నారం పాఠశాల ఇన్‌చార్జి శివకుమార్, ప్రీ ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ శిరీష, ఆయా రూప సమక్షంలో తనిఖీ జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నవీన పవన్ రెడ్డి తన కుమారునితో పాటు గ్రామానికి చెందిన మరో 15 మంది పిల్లలను ప్రీ ప్రైమరీ పాఠశాలలో చేర్పిస్తానని హామీ ఇచ్చారు. దీనిపై యంఈఓ మహిపాల్ రెడ్డి వారిని ప్రత్యేకంగా అభినందించారు. సంగెంకుర్దు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పరమేష్, సర్పంచ్ సుధా లక్ష్మీకాంత్ రావు, ఇన్‌స్ట్రక్టర్ కే. లత, ఆయా మహేంద్రమ్మ, ఉపాధ్యాయురాలు జయశ్రీ సమక్షంలో ప్రతి ఐటమ్‌ను పరిశీలించి సరిగ్గా ఉన్నట్లు ధ్రువీకరించారు. యంఈఓ మాట్లాడుతూ జూన్ 12 నుంచి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ ప్రీ ప్రైమరీ పాఠశాలల్లోని సౌకర్యాలను వివరించి చేర్పించేలా చొరవ తీసుకోవాలని యంఈఓ మహిపాల్ రెడ్డి ఇరు గ్రామాల సర్పంచులను కోరారు. కొత్తగా 5 ప్రీ ప్రైమరీ పాఠశాలలు 2026-27 విద్యా సంవత్సరానికి గాను మండలంలో జడ్పీ హెచ్ ఎస్ కోకట్, యంపిపిఎస్ యాలాల బాయ్స్, యంపిపిఎస్ జుంటిపల్లి, యంపిపిఎస్ అగ్గనూర్, యంపిపిఎస్ పగిడియాల్ లకు నూతనంగా 5 ప్రీ ప్రైమరీ పాఠశాలలు మంజూరైనట్లు యంఈఓ తెలిపారు. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంటనే ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు.

# కమ్మ సమైక్య వేదిక ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు





**జనంసాక్షి ఫరూఖ్‌నగర్ :** స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను కమ్మ సమైక్య వేదిక ఆధ్వర్యంలో స్థానిక బీవీ రావు నగర్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమ్మ సమైక్య వేదిక షాద్నగర్ అధ్యక్షులు మన్నవ సాంబశివరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ కీర్తి అజరామరం అని, నటసార్వభౌముడిగా, ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రత్యేకగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, ఆయన చేసిన సేవలు, అమలు చేసిన పథకాలు చిరస్మరణీయమని, ఇప్పటివరకు అలాంటి యుగపురుషుడు లేడని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్ లోని రోగులకు ఫ్రూట్స్ పంపిణీ చేశారు .మరియు లింగారెడ్డిగూడెం గ్రామ పరిధిలోని ఎఫ్ సి ఎన్ ఓల్డ్ ఏజ్ హోమ్ లో అన్నదానం చేశారు . ఈ సందర్భంగా ఎఫ్ సి ఎన్ మేనేజర్ వెంకట్ రెడ్డి కమ్మ సమైక్య వేదిక సభ్యులను అన్నదానం చేసినందుకు సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కమ్మ సమైక్య వేదిక అధ్యక్షులు మన్నవ సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి మాకినేని వెంకట్ నారాయణ, కోశాధికారి కాపా వెంకటేశ్వరరావు, సలహాదారులు కిలారు కుప్ప స్వామి ,కాటూరి సీతారామారావు, ధనాల బాలయ్య చౌదరి, ఉపాధ్యక్షులు మదమంచి ఆనందరావు, కాపా రామారావు, వైకుంఠ సాంబశివరావు, గట్టినేని రామారావు మరియు సమైక్య వేదిక సభ్యులు బండ్ల శివనాగ మల్లేశ్వరరావు, నంబూరి ప్రసాద్, కూకట్ల శివనాగేశ్వరరావు, బండారు సతీష్ ,మన్నవ వెంకటరమణ, వైకుంఠ మధు, కాపా కోటేశ్వరరావు, ఈదర సత్యనారాయణ ,వైకుంఠ శరత్ బాబు, మన్నవ రాజేష్, వైకుంఠ రవి కిరణ్, గోపాలరావు, మన్నవ హనుమంతరావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎక్మామిడి, ఎల్లకొండ, చిట్టిగిద్ద, ఫుల్ మామిడి గ్రామంలో ఘనంగా బక్రీద్

నవాబుపేట్ మే 28( జనం సాక్షి) : నవాబుపేట్ మండల పరిధిలోని చిట్టిగిద్ద, పులుమామిడి, ఎల్లకొండ, ఎక్ మామిడి, గ్రామాలలో బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. పండగ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన చిట్టెపు మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ మహమ్మద్ రఫీ, బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు గౌస్, బషీర్, గౌస్, షఫీ, జావీద్, మాజీ ఎంపీటీసీ ఎగ్బాల్, పులుమామిడి గ్రామానికి చెందిన అక్రమ్ ఖాన్ ఇస్మాయిల్, షాబుద్దీన్, జాంగిర్, అప్పు, అఖిల్, ఇమ్రాన్, మేరాజ్ ఖాన్, జాంగిర్, షౌకత్ ఖాన్,బక్రీద్ పండగ వేడుకల్లో గ్రామస్తులందరూ పాల్గొని ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు నవపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సామ వెంకట్ రెడ్డి వివిధ గ్రామం ముస్లిం సోదర సోదరీమణులందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులను ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని హృదయపూర్వక బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఎక్మామిడి గ్రామంలో బక్రీద్ పండుగ సంబరాలు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్లారెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదర సోదరీమణులు అందరూ అలై బలై చేసుకుంటూ ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామంలోని పంచాయతీ కార్యదర్శి గ్రామ పెద్దలు అందరూ సమైక్య సమావేశం ఏర్పాటు చేసుకొని గ్రామంలోని ప్రతి ఒక్కరిని ఆహ్వానించి వారికి బక్రీద్ పండుగలు జరిగిన సంబరాలు పంచుకుంటూ అందరూ ఏకమై పండుగను ఘనంగాను నిర్వహించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎకమామిడి మాజీ సర్పంచ్ మహమ్మద్ రఫీ, మాజీ సర్పంచ్ దేవయ్య, గ్రామ సీనియర్ నాయకుడు యాదవ రెడ్డి, యువజన సంఘాల నాయకులు ముస్లిం సోదరీ సోదరీమణులందరూ ఏకమై ఒక కార్యక్రమానికి ఘనంగా నిర్వహించారు.



# వజీర్ ప్రకాష్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**హయత్‌నగర్, మే 28 (జనం సాక్షి) :** రాష్ట్ర టీపీసీసీ కో కన్వీనర్ వజీర్ ప్రకాష్ గౌడ్ జన్మదినం సందర్భంగా రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి, కర్మన్ఘాట్ హనుమాన్ టెంపుల్ ధర్మకర్త పూల నాగరాజు, చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గోపాల్ ముదిరాజ్ లు కేక్ కట్ చేయించి, శాలువాతో సత్కరించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజులలో ఉన్నతమైన పదవులు అధిరోహించి, ఆయు ఆరోగ్యా లతో ఉండాలని, మనసార కోరుకుంటూ, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఈ నెల 31న ఉచిత వైద్య శిబిరం




**చేవెళ్ల, మే 28 (జనంసాక్షి)** ఈనెల 31 చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 8 వార్డు (పామెన) సమీపంలోని సంస్కృతి స్కూల్ లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం సంస్కృతి స్కూల్ లో ఉచిత శిబిరానికి సంబంధించి వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. కిమ్స్ ఫౌండేషన్, టీమ్ కమలాకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత జీర్ణవ్యవస్థ క్యాన్సర్ స్క్రీనింగ్ మొబైల్ క్లినిక్ శిబిరం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఉదయం 8:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుందని, ఈ శిబిరంలో అల్ట్రాసౌండ్ అబ్డోమెన్, యూజీఐ ఎండోస్కోపీ, రక్త పరీక్షలు, ఫైబ్రో స్కాన్, హెచ్‌పైలోరీ, సీరం క్రియాటినిన్ తదితర పరీక్షలు చేయనున్నట్లు చెప్పారు. కార్పోరేట్ ఆసుపత్రి స్థాయిలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని మున్సిపల్ ప్రజలు, ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, కౌన్సిలర్లు దావల్ గారి గోపాల్ రెడ్డి, మంగలి కళ్యాణియాదగిరి, స్కూల్ డైరెక్టర్ అత్తెల్లి శశిపాల్ రెడ్డి, నాయకులు ఎర్ర గోపాల్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# "మీ సురక్ష" అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహణ



**ఉప్పల్, మే 28 (జనం సాక్షి):** ఉప్పల్ నియోజకవర్గంలోని బీరప్పగడ్డ డివిజన్‌లో కైట్ షాప్ సమీపంలో సామాజిక కార్యకర్త ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) ఆధ్వర్యంలో "మీ సురక్ష" పేరుతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కాలనీ వాసులు, యువత, మహిళలు, గృహ యజమానులు పెద్ద సంఖ్యలో హాజరై భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఉప్పల్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ రవి కుమార్ మరియు సెక్టార్ ఎస్ఐ వినయ్ ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు. ప్రస్తుతం కాలనీల్లో జరుగుతున్న చోరీలు, అనుమానాస్పద వ్యక్తుల సంచారం, డ్రగ్స్ ప్రభావం, యువత చెడు అలవాట్ల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై విపులంగా వివరించారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు రాత్రివేళల్లో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అనుమానాస్పద పరిస్థితులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇంటి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం, పరిసరాలపై నిఘా ఉంచడం, అనుమానాస్పద వ్యక్తులను గుర్తించడం ద్వారా నేరాలను అరికట్టవచ్చని తెలిపారు. అదేవిధంగా ట్రాఫిక్ నియమాలపై కూడా అవగాహన కల్పించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి ప్రమాదకర అలవాట్లకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.